# POWER OF THE VOTE

## (An NSS Event)

**NSS Activities of the MBA Department**

**Power of One Vote**

In our Orientation program on the Power of One Vote ( Awareness on the Vote) Sub Collector, Guntur District, **Ms Geethanjali Sarma** delivered the importance of the Power of One Vote. In this Program Registrar of the University Dr K Subbarao also spoked about the importance of the power of vote and the voter should utilize their vote without any influences. In this program different government officials and the university authorities were taken part and shared their valuable words.







MY VOTE IS
MY FUTU
Power of One Vote
K L UNIVERSITY


VOTE




# ఓటు వేయడం పౌరుల నైతిక బాధ్యత

## తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ

**వడ్డేశ్వరం, సెల్ఐటి న్యూస్:–** ఓటు వేయడం పౌరుల యొక్క నైతిక బాధ్యత అని గుంటూరు జిల్లా తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. గురువారం నాడు కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఏర్పాటు చేసిన ఓటర్ల అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులకు ఓటు పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులు ఓటు అనే ఆంగ్ల అక్షమాలతో పాటు అతిపెద్ద మానవహారాలుగా ఏర్పడి అందరినీ ఆకర్షించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ ఉందన్నారు. రాజ్యాంగబద్ధంగా అధికారాన్ని చేపట్టే ప్రజాప్రతినిధులను ప్రతీఒక్కరూ భాధ్యతగా తమ ఓటు ద్వారా ఎన్నుకుని తమ ప్రాంతం అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించే నాయకులను గుర్తించి వారికి తమ ఓటు ద్వారా మద్దతు తెలిపితే గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజల అవసరాలను తీరుస్తారని పేర్కొన్నారు. నా ఒక్క ఓటు వేయకపోతే ఏం కాదులే అనే నిర్లక్ష్యం ఓటర్లకు పనికిరాదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతీ ఓటు అవసరమేనని,




గెలుపు ఓటములను నిర్ణయించడానికి ఒక్క ఓటు చాలని గుర్తు చేశారు. ఆర్టికల్ 324 ద్వారా భారత ఎన్నికల సంఘం ఎన్నికలను నిర్వహిస్తుందని అయితే ఆర్టికల్ 325 ద్వారా కుల, మత, లింగ వివక్ష చూడకుండా భారత పౌరులకు ఓటు హక్కు కల్పించబడుతుందన్నారు. విద్యార్థులు తమ ఓటును సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు తల్లిదండ్రులకు కూడా ఓటు గురించి అవగాహన కల్పించాలని కోరారు. కెఎల్‌యు రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా యువతీ యువకులందరూ ఓటును తప్పనిసరిగా వినియోగించుకుని మంచి నాయకులను






ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని సూచించారు. ఒకసారి ఓటు వేస్తే ఐదేళ్లు ఆ ప్రభావం మనమీద, సమాజం మీద ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా డిప్యూటీ కలెక్టర్ కె.స్వప్న, మంగళగిరి నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రార్ లక్ష్మీకుమారి, తాడేపల్లి మండల డిప్యూటి తహసీల్దారు సతీష్, వడ్డేశ్వరం వీఆర్వో ఆషా, గుండిమెడ వీఆర్వో మల్లిఖార్జున రెడ్డి, వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, ఎన్.వెంకట్ రామ్, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ హనుమంతరావు, ప్రిన్సిపల్ డాక్టర్ టి.రామకృష్ణ, డీన్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లా ఖాన్, డాక్టర్ కెఆర్.ఎస్.ప్రసాద్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య, సాక్ డైరెక్టర్ సాయి విజయ్, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.



సాక్షి

# ఓటు వేయడం పౌరుల బాధ్యత

- తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ
- కేఎల్‌యూలో అవగాహన సదస్సు




ప్రసంగిస్తున్న సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ

**తాడేపల్లిరూరల్:** ఓటు వేయడం పౌరుల నైతిక బాధ్యత అని సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ స్పష్టం చేశారు. గురువారం స్థానిక కె.ఎల్.విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ల అవగాహనా సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ ఉందని, రాజ్యాంగ బద్ధంగా అధికారాన్ని చేపట్టే ప్రజాప్రతినిధులను ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు ద్వారా ఎన్నుకుని తమ ప్రాంతం అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించగలిగే నాయకులను గుర్తించి వారికి తమ ఓటు ద్వారా మద్దతు తెలిపితే గెలిచిన ప్రజా ప్రతినిధులు ప్రజల అవసరాలను తీరుస్తారని పేర్కొన్నారు. నా ఒక్క ఓటు వేయకపోతే ఏం కాదులే అనే నిర్లక్ష్యం ఓటర్లకు పనికిరాదని, ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఓటు అవసరమేనని, గెలుపు ఓటములను నిర్ణయించడానికి ఒక్క ఓటు చాలని గుర్తు చేశారు. యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులు స్థానికంగా ఓటు నమోదు చేసుకుని, చివరి సంవత్సరం పరీక్షలు పూర్తయ్యే వరకు ఇక్కడే ఓటు ఉపయోగించుకోవచ్చని స్పష్టం చేశారు. కె.ఎల్.యు.రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా యువతీ యువకులందరూ ఓటును తప్పని సరిగా వినియోగించుకుని మంచి నాయకులను, ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని సూచించారు. విద్యార్థులు ఓటు అనే ఆంగ్ల అక్షరమాలతో పాటు అతి పెద్ద మానవహారాలుగా ఏర్పడి అందరినీ ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా డిప్యూటీ కలెక్టర్ కె. స్వప్న, మంగళగిరి నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రార్ లక్ష్మి కుమారి, తాడేపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ సతీష్, వడ్డేశ్వరం వీఆర్వో ఆషా, గుండిమెడ వీఆర్వో మల్లిఖార్జున రెడ్డి, వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్లు ఎ.వి.ఎస్. ప్రసాద్, ఎన్. వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ సి.హెచ్.హనుమంతరావు, ప్రిన్సిపల్ డాక్టర్ టి.రామకృష్ణ, డీన్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లా ఖాన్, డాక్టర్ కె.ఆర్.ఎస్.ప్రసాద్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె. రూతు రమ్య, సాక్ డైరెక్టర్ సాయి విజయ్, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.



